కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఓదెలు

ఓదెలుకు నియామక పత్రం అందిస్తున్న ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు

రెబ్బెన, అక్టోబర్ 29 : టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు టీబీజీకేఎస్ అనుబంధ తెలంగాణ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడిగా అంబాల ఓదెలును నియమించినట్లు ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు తెలిపారు. గోలేటిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి, అందరి అమోదంతో ఓదెలును ఎకగ్రీవంగా నియమించినట్లు పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడు మట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు గజెల్లి చంద్రశేఖర్, మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, ఓరం కిరణ్, మాంతు సమ్మయ్య, పిట్ కార్యదర్శి మెరుగు రమేశ్, కార్నాథం వెంకటేశం, గణపతి, శ్రీనివాస్, విజ్జన్న, నాయకులు బొంగు వెంకటేశ్, కైత స్వామి, వీరస్వామి, కాంట్రాక్టు కార్మికులు ప్రవీణ్, గోపాల్, చారి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ విభాగం అధికారులకు సన్మానం

సివిల్ విభాగం అధికారులను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి, అక్టోబర్ 29 : సింగరేణి మందమర్రి ఏరియా సివిల్ విభాగం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఏరియా సివిల్ డిప్యూటీ జీఎం శ్రీనివాస్‌తో పాటు నూతనంగా డిప్యూటీ జీఎం బాధ్యతలు చేపట్టిన రాములు నాయక్‌ను టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర నాయకులు జే రవీందర్, ఓ రాజశేఖర్, రమణ, భూపెల్లి కనకయ్య, బాపురావు, దాసరి శ్రీనివాస్, దుగుట శ్రీనివాస్, శివ నాయక్, గాలిపెల్లి తిరుపతి, సీపెల్లి రాజలింగు, ప్రతాప్ సారంగపాణి, హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

గోలేటి ఆశ్రమంలో సామూహిక ధ్యానం

ప్రశిక్షకుడు రమణను సన్మానిస్తున్న అభ్యాసకులు

రెబ్బెన, అక్టోబర్ 29 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమంలో గోలేటి ఆశ్రమ వ్యవస్థాపకుడు, ప్రశిక్షకులు, సింగరేణి రిటైర్డ్ అధికారి రమణ ఆధ్వర్యంలో సామూహిక ధ్యానం నిర్వహించినట్లు ప్రశిక్షకులు డాక్టర్ బ్రహ్మానందం తెలిపారు. డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, డీజీఎం(వర్క్‌షాప్) కృష్ణమూర్తి, సిస్టర్ ప్రవీణ, ప్రశిక్షకులు గట్టయ్య, దీపక్, జయ, బాబురావు, అనిల్, అభ్యాసకులు పాల్గొన్నారు.

11 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలి



విద్యుత్ ఏఈ జాన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బోయపల్లి గ్రామస్తులు

తాండూర్, అక్టోబర్ 29 : మండలంలోని బోయపల్లి గ్రామంలో ఇండ్లపై నుంచి ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ తొలగించాలని గ్రామస్తులు మంగళవారం విద్యుత్ ఏఈ జాన్‌కు వినతిపత్రం అందజేశారు. హై టెన్షన్ తీగలు జనావాసాలపై నుంచే వెళ్తుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. వర్షాకాలం ఉరుములు మెరుపులు సంభవిస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంటున్నని వాపోయారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, నాయకులు మాసాడి నారాయణ, మాసాడి ప్రభాకర్, బురగడ్డ పున్నంగౌడ్, చదువుల లక్ష్మణ్, నల్లల మహేశ్, ఎలిగేటి రమేశ్, ఇప్ప రాజం, మానెపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

మందమర్రి రూరల్, అక్టోబర్ 29 : వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను గ్రామీణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా అథారిటీ సెక్రటరీ శ్రీమతి అర్పిత మారం రెడ్డి సూచించారు. మండలంలోని సండ్రోన్‌పల్లి రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని జడ్జి సందర్శించారు. చెన్నూర్ ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి ఎం డీ సందాని, ఏఈవోలు ముత్యం తిరుపతి, కన కరాజు, ఈజీఎస్ ఏపీవో రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ సర్పంచులు, మండల పరిధిలోని విత్తన ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

దాసరి వేణు సేవలు అభినందనీయం

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 29 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా దాసరి వేణు అందించిన సేవలు అభినందనీయమని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బదిలీపై వెళ్తున్న దాసరి వేణును మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి సన్మానించారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. దాసరి వేణు మాట్లాడుతూ.. అధికారులు, కార్యాలయాల సిబ్బంది అందించిన సహకారం మరువలేన్నారు. ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఈవోల నిరసన

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలో పని చేస్తున్న 165 మంది ఏఈవోలను సస్పెన్డ్ చేయడంపై మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఈవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నేలపై కూర్చొని నిరసన తెలిపారు. అక్టోబర్ 23న వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ను కలువగా, అదే రోజు సస్పెన్షన్ ఎత్తివేస్తామని చెప్పారని, నేటికీ ఎత్తివేయలేదని వాపోయారు. అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలో డీసీఎస్ సర్వే చేపట్టాలన్నారు. ఏఈవోలు చిరంజీవి, రెహమాన్, గంట రాము, సిడాం రాము, వెంకటేశ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్‌పోటీల్లో ప్రతిభ

లక్షెట్టిపేట, అక్టోబర్ 29 : వైల్డ్ విస్టం గ్లోబర్ చాలెంజ్ డబ్లూడబ్లూఎఫ్-2024లో భాగంగా హైదరాబాద్‌లోని గోల్కొండ గల్ఫ్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకులానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని రుషిత, 8వ తరగతి విద్యార్థిని మనస్విని ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులతో పాటు, వారి గెలుపునకు సలహాలు, సూచనలు ఇచ్చిన ఉపాధ్యాయురాలు శిరీషను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్‌రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత అభినందించారు.

కెరమెరి : ఏత్మాసుర్ పేన్‌కు పూజలు చేస్తున్న గుస్సాడీలు

దండేపల్లి : ఆలయ ఆవరణలో గుస్సాడీ నృత్యాలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : దండారీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

హో రెత్తిస్తున్న దండారీ సంబురాలు

కెరమెరి, అక్టోబర్ 29 : ఆదివాసీ గూడేల్లో దండారీ వేడుకలు హోరెత్తిస్తున్నాయి. సిర్పూర్(యూ) మండలం బాండేయేర్ గ్రామానికి చెందిన దండారీ బృందం సోమవారం రాత్రి మోడీ గ్రామానికి అతిథులుగా వచ్చారు. మంగళవారం ఉదయం సంప్రదాయ వాయిద్యాలతో ప్రదర్శించిన నృత్యాలతో దండారీ ప్రాంగణం దద్దరిల్లింది. కోలాట బృందాలు నృత్యాలు చేస్తుండగా, మధ్యలో గుస్సాడీల నృత్యాలతో సంబురాలు మిన్నంటాయి. దండారీ బృందం యువకులు ప్రదర్శించిన హా స్య నాటికలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం ఏత్మాసుర్‌పేన్ పూజలు చేసిన అనంతరం, అతిథులకు విందు ఏర్పాటు చేశారు. గౌరవ మర్యాదాలతో వీడ్కోలు పలికారు.

ఎమ్మెల్యే పూజలు..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 28 : జిల్లా కేంద్రంలోని అంకమ రాజు ఆలయం వద్ద నిర్వహించి దండారీ వేడుకల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొన్నారు. ఏత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుస్సాడీ బృందాల సాంప్రదాయ నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా వెంకన్న, అలీ బిన్ అహ్మద్, మడావి శ్రీనివాస్, వెంకటేశ్, రఘు, ఆదివాసులు తదితరులున్నారు.

పద్మల్‌పురి కాకో ఆలయానికి భక్తుల తాకిడి..

దండేపల్లి, అక్టోబర్29 : దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరాన పద్మల్ పురి కాకో ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొన్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు, మహారాష్ట్రకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుటుంబ సమేతంగా గోదావరిలో స్నానాలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. దండారీ, గుస్సాడీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీపావళి పండుగ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

ఎంపీ పూజలు..

పద్మల్‌పురి కాకో అమ్మవారిని ఎంపీ నగేశ్ దర్శించుకున్నారు. అంతకుముందు పద్మశ్రీ అవార్డు గ్రహిత కనకరాజు మృతికి జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుడిమెత సోము, మాజీ సర్పంచ్ చిట్ల మంజుభార్గవి, రాయి సెంటర్ జిల్లా సభ్యుడు పెందుర్ రాంపటేల్, తుడందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పుర్క బాపురావ్, పర్ధాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు అడాయి కాంతారావ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు కన్నాక జంగు, పెంద్రం శ్రీనివాస్, సంతోష్ తదితరులున్నారు.

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే చర్యలు

- ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు

ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పెట్రలింగ్‌ను మరింత పటిష్టంగా చేపట్టాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం అధికారులతో నేర సమీక్షాసమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులను ప్రత్యేక శ్రద్ధ చూపి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన రమేశ్, రామారావు, సయ్యద్ సాదుల్లా, పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన నితీశ, సుమన్, తేజస్వికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కరుణకర్, రామానుజం, సీఐ, ఎస్ఐ పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

వీసీలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 29 : ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆయన హాజరు కాగా.. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ్య, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అబ్కారీ, పురావస్తు శాఖ మంత్రి జూపెల్లి కృష్ణారావులతో కలిసి హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మండలి నిర్ణయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రెబ్బెన, అక్టోబర్ 29 : మహబూబ్‌నగర్‌లో నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు వీ స్వార్థిక(ఇంటర్), జే గాయత్రి(పదోతరగతి) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీ రమాదేవి తెలిపారు. స్కూల్ గేమ్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్‌లో 28న నిర్వహించిన అండర్-17 కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, పీఈటీలు స్వరూప, రజిత, అధ్యాపకులు అభినందించారు.

నెట్‌బాల్ పోటీలకు...

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 29 : ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్-19 నెట్ బాల్ జోనల్‌స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు డీఐఈవో కళ్యాణి, ఉమ్మడి జిల్లా ఎస్టీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బాబురావు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్, అథ్లెటిక్ జిల్లా కార్యదర్శి సట్ల శంకర్, ఫిజికల్ డైరెక్టర్ తిరుపతి, హరీశ్, ఏడుకొండలు, ప్రభాకర్, గురువెందర్, స్వప్న, నాగరాణి, రజిత తదితరులున్నారు.

ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

తిర్యాణి, అక్టోబర్ 29 : తిర్యాణి బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి సంస్కృతీసంప్రదాయం ప్రకారం జెండా ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. రాయి సెంటర్ జిల్లా సర్‌మేడీ కుర్వెంగ మోతీరాం, తహసీల్దార్ సునీల్, ఎంపీడీవో వేముల మల్లేశ్, ఐకేపీ ఏపీఎం సదానందం, మాజీ ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, కుమ్రం భీం నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కుర్సెంగ బాదిరావ్, ఉపాధ్యక్షుడు మడావి శ్రీరాములు, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు తొడసం భాస్కర్, ఉపాధ్యక్షుడు కోట్నాక భారిక్‌రావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంతరావ్, డివిజన్ అధ్యక్షుడు గెడం సుభాష్, గౌరవాధ్యక్షుడు సిడాం గణపతి, ఆశ్రమ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుర్వేద దినోత్సవం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : ఆసిఫాబాద్ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం అడ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఎం హెచ్‌వో తుకారం బట్ ముఖ్యఅతిథిగా హాజరై, ఆయుర్వేద ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. బీసీ సంఘం భవనంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండలాధ్యక్షుడు కుదురుపాక సిద్ధేశ్వర, నాయకులు సుభాష్, సత్యనారాయణ, శంకర్, సందీప్, పట్టణాధ్యక్షుడు దీపక్, ఉమేందర్, అరవింద్, గంగయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, డాక్టర్ బలరాం ఉన్నారు.

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 29 : సీసీసీలోని నాయీబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు కర్ణిశ్ల చంద్రయ్య, అధ్యక్షుడు ఎనగందుల వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్ణిశ్ల రాజ్‌మోహన్, ప్రధాన కార్యదర్శి వెయ్యి కండ్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు ధన్వంతరి చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం

పెంచికల్ పేట్, అక్టోబర్ 29 : గుంటపేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నీని మంగళవారం ఎస్ఐ కొమురయ్య ప్రారంభించారు. క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. మాజీ సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు తిరుపతి, బండి మహేశ్, ప్రభాకర్, భాస్కర్, భీమయ్య, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే బొంబాయి గూడ గ్రామానికి చెందిన బాలుడు రైతు సిద్ధు పాఠశాలకు వెళ్లకుండా గ్రామంలోనే తిరుగుతుండగా, సామాజిక కార్యకర్త ప్రకాశ్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో చేర్పించారు. కాగా, ఈ విద్యార్థికి ఎస్ఐ బ్యాగు, బుక్స్, పెన్నులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు లాస్య, గ్రామస్తులు గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓడుగురి రిమాండ్

- అడవి పందిని హతమార్చిన ఘటన..

సిర్పూర్(టీ), అక్టోబర్ 29 : అడవి పందిని హతమార్చిన కేసులో నిందితులు మండల కేంద్రంలోని బెంగాలీ క్యాంప్‌నకు చెందిన దీపక్ ఠాకూర్, ప్రణబ్ మండల్, గౌతం సర్కార్, శంకర్ బేపారీ, అరవింద్ గరామి, అశోక్ ఠాకూర్, కమ్మరి పోశంను సోమవారం అర్ధరాత్రి రిమాండ్‌కు తరలించినట్లు మంగళవారం ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీధరచారి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం లక్ష్మీపూర్ అటవీ ప్రాంతంలో అడవి పందిని హతమార్చారన్న సమాచారం మేరకు ఆదివారం అటవీ శాఖ సిబ్బంది కొందరిని పట్టుకున్నారు. వారిని విచారించగా, 8 మంది అడవి పందిని హతమార్చిన ఘటనలో పాల్గొన్నట్లు తేలింది. మొత్తం అందులో ఏడుగురిని పట్టుకోగా, కమలేశ్ పరారీలో ఉన్నాడు. ఈ ఏడుగురికి సోమవారం అర్ధరాత్రి సిర్పూర్(టీ) సామాజిక దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహించి, జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి పేర్కొన్నారు. ఏడుగురిని ఆసిఫాబాద్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

నిందితులను చితకబాదారని ఆందోళన..

నిందితులను కాగజ్‌నగర్ డివిజన్ కార్యాలయానికి తరలించి, అటవీ అధికారులు తీవ్రంగా చితకబాదారని కార్యాలయం ఎదుట సోమవారం రాత్రి బీజేపీ, భజరంగ్‌దళ్ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. నిందితులు పందిని హతమార్చినట్లు నేరం ఒప్పుకున్నా వారి కళ్లకు గంతలు కట్టి, చేతులు, కాళ్లు కట్టేసి తీవ్రంగా కొట్టారని ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న కాగజ్‌నగర్ టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్‌తో పాటు, పలువురు ఎస్ఐలు అటవీ కార్యాలయానికి చేరుకొని సముదాయించారు. నిందుతులను అక్కడి నుంచి నేరుగా సిర్పూర్(టీ) ఆసుపత్రికి తరలించారు. సిర్పూర్(టీ) దవాఖాన వద్ద సోమవారం అర్ధరాత్రి నిందితుల కుటుంబ సభ్యులు చేరుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

విద్యార్థుల చదువుపై దృష్టిపెట్టాలి

తిర్యాణి, అక్టోబర్ 29 : విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధచూపాలని ఏటీడీవో చిరంజీవి ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని గుండాల పంచాయతీ పరిధి అర్జుగూడ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులకుపలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. ఆయన వెంట ఆయా ఆదివాసీ సంఘం నాయకులు మర్సుకోల అశోక్, ఉపాధ్యాయులున్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య సేవల ద్వారా మెరుగైన వైద్యం

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 29 : ఆయుష్మాన్ ఆరోగ్య సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి హరీశ్ రాజ్ అన్నారు. అయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని 129 ఆరోగ్య సేవా కేంద్రాల్లో ప్రజలకు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 70 ఏండ్లపైబడిన వారికి ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించడం, ఉచితంగా రూ.5 లక్షల వరకు వైద్య సేవలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు, ప్రోగ్రాం అఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'పార్టీ మారి పెత్తనం సరికాదు'

కాగజ్‌నగర్, అక్టోబర్ 29 : బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరి పెత్తనం చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగజ్‌నగర్ డీఎస్పీ రామనుజంను మంగళవారం కలిసి, డివిజన్‌లోని సమస్యలు విన్నవించారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో వేరే పార్టీలో పనిచేసి కాంగ్రెస్‌లో చేరి, కార్యకర్తలు, నాయకులపై పెత్తనం చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడంతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు, మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నాయకులు ఎమ్మాజీ సంతోష్, ఫైసల్ ఉన్నారు.

డైరెక్టర్ల ఎన్నిక

వేమనపల్లి, అక్టోబర్ 29 : వేమనపల్లి సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఇద్దరు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుయ్యారం గ్రామానికి చెందిన 12వ వార్డు డైరెక్టర్ కోరె కొప్పుల కిష్టగౌడ్, లింగాల గ్రామానికి చెందిన 9వ వార్డు డైరెక్టర్ గూడ కిషన్‌రావు మృతిచెందారు. కాగా, బీఆర్ఎస్ బలపర్చిన 12వ వార్డు నుంచి తలండి లచ్చయ్య, 9వ వార్డు నుంచి మానేపల్లి లచ్చన్నను కాంగ్రెస్ సభ్యులు ఎన్నుకున్నారు. సింగిల్‌విండో చైర్మన్ కుబిడె వెంకటేశం, సహకార సంఘం సిబ్బంది మధు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఎంపిక

కాసిపేట, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని సీసీఆర్టీలో నవంబర్ 1, 2వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి కళోత్సవాలకు ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు (ఎం రమ, ఎం లక్ష్మణ్, వీ విశ్వ సూర్య, ఎస్ కే అన్వర్, శివకుమార్(డ్రామా అంశం), నవనందుల బిందుప్రియ, గాజుల నరేందర్ (ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్)) ఎంపికైనట్లు హెచ్ఎం, ఎంఈవో వెంకటేశ్వరస్వామి తెలిపారు. మంచిర్యాలలోని సైన్స్ సెంటర్‌లో అక్టోబర్ 16, 17వ తేదీల్లో జరిగిన జిల్లా స్థాయి కళోత్సవాల్లో సత్తా చాటినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు గైడ్ టీచర్ బండ శాంకరిని మంగళవారం పాఠశాల ఆవరణలో డీఈవో యాదయ్య, కళోత్సవాల కన్వీనర్ ఏ సత్యనారాయణ మూర్తి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

దారి ఇవ్వాలని వ్యాపారుల ఆందోళన

బెల్లంపల్లి, అక్టోబర్ 29 : బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం వెనుక వైపు ప్రధాన ప్రవేశ మెయిన్ ఎంట్రన్స్ నుంచి దారి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కూరగాయల వ్యాపారులు మంగళవారం ఆందోళన చేపట్టారు. వెనుక వైపు నుంచి దారి లేకపోవడంతో కూరగాయలు కొనేవారు లేక గిరాకీ లేకుండా పోతున్నందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ నిర్మాణం కాకముందు వెనుకవైపు నుంచి మూడుదారులు ఉండేవని గుర్తు చేశారు. ఆ దారులలో షెడ్లు నిర్మించడంతో కొనుగోలుదారులు రావడానికి వీలు లేకుండా పోయిందని పేర్కొన్నారు. అడ్వాన్సులు, అద్దె తీసుకుంటున్నా తమకు గిరాకీలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దారి ఏర్పాటు చేయకపోతే వచ్చే నెల నుంచి అద్దె చెల్లించబోమని,